క్లుప్తంగా

యూత్ ఫెస్టివల్‌లో విద్యార్థుల ప్రతిభ

గోవిందరావుపేట: జిల్లా స్థాయి యూత్ ఫెస్టివల్ ఇటీవల ములుగు జిల్లా గిరిజన భవన్‌లో నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా నుంచి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో పొయెట్రీ, రైటింగ్ కాంపిటీషన్ లో మండలంలోని చల్వాయి మోడల్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సీహెచ్ శాలిని ప్రథమ, వైష్ణవి ద్వితీయ బహుమతి సాధించారు. అంతేకాకుండా వారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాంచందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో చల్వాయి మోడల్ స్కూల్ పేరు నిలబెట్టినందుకు విద్యార్థులకు అభినందించారు.

బదిలీ ప్రిన్సిపాల్‌కు సన్మానం



మంగపేట: మండల కేంద్రంలోని ఎక్కటి సరోజినీ శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఇటీవల బదిలీ అయిన ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్యకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ప్రిన్సిపాల్ నాయిని వీరెందర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ పొడెం మేనక హాజరై మాట్లాడారు. 2017లో కాలేజీ ప్రిన్సిపాల్‌గా వచ్చిన వెంకటయ్య కళాశాల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశారన్నారు. ప్రిన్సిపాల్ పడిన శ్రమను బోర్డ్‌ఆఫ్ ఇంటర్మీడియట్ గుర్తించి రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపిక చేసి బంగారు పథకం, నగదు ప్రోత్సాహంతో సత్కరించడం ఎంతో గర్వకారణమన్నారు. అనంతరం పలువురు స్థానిక ప్రముకులు, అధ్యాపకులు మాట్లాడుతూ.. కళాశాల అభివృద్ధి కోసం అపారమైన కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ (టీఎస్) మండల శాఖ అధ్యక్షుడు చందా భద్రయ్య, కళాశాల అధ్యపకులు కె. రజిత, వై. రేణుకాదేవి, ఎం. సంతోష్‌కుమార్, ఎం. లక్ష్మణ, పి. అనిల్‌కుమార్, జె. రవీంద్రనాయక్, బి. శ్రీనివాస్, ఎం. చిరంజీవి, వందన, వైష్ణవి, అమ్మిన శ్రీనివాస రాజు, జి. సతీష్, టి. నరేష్, బోదేతర సిబ్బంది శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆశవర్కర్లదే కీలక పాత్ర

వెంకటాపురం(కె): ఆరోగ్య సంరక్షణ డెలవరీలలో ఆశ వర్కర్లదే కీలక పాత్ర అని ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ అన్నారు. మంగళవారం ఎదిర వైద్యశాలలో ఆశ డే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లకు సీజనల్ వ్యాధులు, డ్రై డే, ఆరోగ్య మహిళ, నాన్ కమ్యూనికేటెడ్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు స్నేహ, ఆశిష్, వినయ్, సిబ్బంది జ్యోతి, మనోహర్ తదితరులు ఉన్నారు.

శిక్షణ తరగతులు

గోవిందరావుపేట: మండల పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ (మిషన్ భగీరథ) ఆధ్వర్యంలో మంచినీటి సహాయకుల శిక్షణ తరగతులు మంగళవారం మొదలయ్యాయి. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ మల్లేశ్ మట్లాడుతూ.. ఈ శిక్షణ కార్యక్రమాలు నాలుగు రోజులు ఉంటాయని, మొదటి రోజు మంచినీటి సహాయకులకు వాటర్ క్వాలిటీ సరఫరాపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. మిగతా మూడు రోజుల్లో హ్యాండ్ పంప్స్ మోటార్లు వాటి ఉపయోగంపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. డీఈ ఇంట్ర సునీత, డీఈ గ్రిడ్ సతీష్, ఏఈ ఇంట్ర హారిక, ఎంపీడీఓ జవహర్ రెడ్డి, ఎంపీఓ శరత్ బాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కార్మికుడిని ఆదుకోవాలి

ములుగు రూరల్: మండలంలోని మల్లంపల్లి పంచాయతీ కార్మికుడు సాంబయ్య ట్రాక్టర్ నడుపుతుండగా ప్రమాదానికి గురయ్యాడని వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న అతడిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకుడు ఎండి అమ్జద్ పాషా తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఎంపీడీఓ రామకృష్ణకు వినతిపత్రం అందించారు. సదయ్య, రమేష్, మామిడి సుధాకర్ , ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

ఏటూరునాగారం: మండలంలోని చింతలపాడు గొత్తికోయగూడెంలోని అంగన్‌వాడీ చిన్నారులకు, గొత్తికోయ గిరిజనులకు మనం సొసైటీ వ్యవస్థాపకుడు చౌలం శ్రీనివాస్‌రావు మంగళవారం దుప్పట్లు అందజేశారు. చింతలపాడు గిరిజనులకు భోజనం సదుపాయం కల్పించి అనంతరం దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రధాన కార్యదర్శి వికాస్, శశికుమార్, సీడీపీఓ ప్రేమలత, సూపర్ వైజర్ ఆఫ్రీన్, అంగన్‌వాడీ టీచర్ యాలం శ్రీలత పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కన్నాయిగూడెం: ఏటూరూనాగారం మండల పరిధిలోని బూటారం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి సాత్విక ఎంబీబీఎస్‌లో సీటు సాధించింది. కాగా, పైచదువుల కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతుడడంతో ముప్పనపల్లి సహాయనిధి టీ ఆధ్వర్యంలో రూ.11 ను అందజేశారు. సహాయనిధి సభ్యులు విజయ్, కిరణ్ తదితరులు ఉన్నారు.

ఆక్వా రైతులకు నష్టాలు



రొయ్యలు, చేపల చెరువులో వేసిన వరి



చేపలు వేయకుండా నిండుగా ఉన్న చెరువు

- కలిసిరాని చేపలు, రొయ్యల పెంపకం
- పంటల సాగుపై రైతుల మొగ్గు
- తయారు చేసిన చెరువులను పొలాలుగా మారుస్తున్న వైనం

వాజేడు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆక్వా (చేపల, రొయ్యల పెంపకం) రైతులకు సబ్సిడి వచ్చేది. దీంతో మండల కేంద్రంలోని పలువురు రైతులు మండల పరిధిలో సుమారుగా 50 నుంచి 70 ఎకరాల్లో చేపల, రొయ్యల చెరువులను తయారు చేసి పెంచారు. మొదటి సంవత్సరం బాగానే ఉన్నప్పటికీ ఇక్కడి వాతావరణం కుదర లేదు. దీంతో నాణ్యతా ప్రమాణాల్లో తేడా వచ్చింది. ఈ కారణంగా గడచిన మూడు సంవత్సరాల్లో రైతులకు నష్టం వాటిల్లింది. పొలాలను చెడగొట్టి చేపల పంట సాగు చేసి లాభాలని ఘడించాలని భావించిన రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లింది. దానికి తోడు గత ఏడాది వచ్చిన భారీ గోదావరి వరదల మూలంగా చెరువుల్లోకి వరద నీరు చేరి రొయ్యలు, చేపలు గోదావరిలో కలిసి పోవడంతో భారీ నష్టం వాటిల్లింది. దీంతో చెరువుల్లో పెంచిన చేపలు, రొయ్యలు తమకు నష్టం తెచ్చి పెడుతుండతంతో రైతులు ఆ సాగును విరమించుకున్నారు.

వరిపంట సాగు

లక్షలాది రూపాయలను ఖర్చు చేసి వరి పొలాలను చేపల, రొయ్యల చెరువులుగా తయారు చేశారు. వాటితో తీవ్ర నష్టం వస్తుండటంతో చేపలు, రొయ్యల సాగును రైతులు విరమించుకున్నారు. చెరువులను పూడ్చి పంట పొలాలను, మిర్చి చేలను తయారు చేస్తున్నారు. దీంతో ఖర్చు వస్తుండటంతో తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి. ఎదో రకంగా చెరువులను సాగులోకి తేవాలని భావించిన రైతాంగం చెరువుల్లో ఉన్న నీటిని తొలగించి వరిని సాగు చేశారు. కొన్ని చెరువులను అలానే వదిలేశారు. కాగా, ప్రస్తుతం కాసారం, లాల్‌పెటలోని చెరువుల్లో మాత్రం చేపలు, రొయ్యలు ఉన్నాయి. మిగతా చెరువుల్లో కొన్నింటిలో వరి వేయగా మరి కొన్నింటిని కాళీగా వదిలేశారు. ఇంకా చాలా మంది రైతులు చేపలు, రొయ్యల చెరువులను చేయలని భావించినప్పటికి నష్టాలు రావడంతో ఆ ఆలోచన విరమించుకున్నారు.

సాయం అందాల్సి ఉంది

చేపల, రొయ్యల చెరువులకు సంబంధించిన రైతులకు ఆర్థిక సాయం అందాల్సి ఉంది. ప్రభుత్వానికి నివేదికలను ఇచ్చాం. అవి రాగానే రైతులకు అందిస్తాం.

– రమేశ్, టెక్నికల్ అసిస్టెంట్

అంతరాయం కలగకుండా చూస్తాం..

సాక్షి ఎఫెక్ట్..

మంగపేట: మండలంలో కరెంట్ సరఫరాలో ఇక నుంచి గంటల తరబడి అంతరాయం కలగ కుండా చర్యలు తీసుకుంటామని ట్రాన్స్‌కో భూపాలపల్లి సర్కల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్సూర్ నాయక్ తెలిపారు. మండలంలోని మల్లూరు 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో నిత్యం కరెంట్ పోతుండం, సోమవారం దాదాపు 08 గంటలు పోవడంతో 'కోతలు.. వేతలు' అనే శీర్షికణ మంగళవారం 'సాక్షి' ప్రచురించింది. దీంతో స్పందిచిన అధికారులు 'సాక్షి'కి వివరణ ఇచ్చారు. ఈనెల 29 రాత్రి మల్లూరు ఫీడర్ బ్రేకర్ ఫెయిల్ కావడంతో 30న మరమ్మతుల కోసం ప్రొటక్షన్ టీంను సబ్‌స్టేషన్‌కు పంపించామన్నారు. మధ్యాహ్నం 01 గంట నుంచి మరమ్మతులు చేపట్టారని వెంట తీసుకువెళ్లిన యూనిట్లు బ్రేకర్లు సరిపోక పోవడంతో ఏటూరునాగారం ఉపకేంద్రం నుంచి తీసుకువచ్చి మరమ్మతులు చేశామన్నారు. అయినప్పటికీ వర్షంతో పాటు సాంకేతిక సమస్యను సరిచేసి కరెంటు సరఫరాను పునరుద్ధరించేందుకు రాత్రి 08.30 గంటల వరకు సమయం పట్టిందన్నారు. దీంతో ఆలస్యం అయిందని విషయాన్ని వినియోగదారులకు సమాచారం ఇచ్చామని ఇతర రెండు గ్రూపులకు యథావిధిగా సరఫరా ఇచ్చామన్నారు. కొంత సిబ్బంది కొరత కూడా ఉందని కరెంటు సరఫరాలో ఇక నుంచి గంటల తరబడి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

మాదిగల మేలుకొలుపు యాత్రకు ఘనస్వాగతం



స్వాగతం పలుకుతున్న జేఏసీ నాయకులు

ములుగు: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు పిడమర్తి రవి ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగల మేలుకొలుపు యాత్ర మంగళవారం సాయంత్రం ములుగుకు చేరింది. సంఘం జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి ఆధ్వర్యంలో గట్టమ్మ ఆలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వరకు డప్పులు, కోలాటాలు, నృత్యాలు, బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొడారి ధీరన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండమీది గోవిందరావు, టీఎండీ రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల్లి మల్లికార్జున్, ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మైన ఉపేందర్, మాదిగ యూత్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు నక్క మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి



కలెక్టర్ దివాకరకు వినతిపత్రం అందజేస్తున్న సభిక్షపతిగౌడ్, మహిళలు

ములుగు: ములుగు పట్టణంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని జిల్లా ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల భిక్షపతిగౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ దివాకరను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ములుగు పట్టణంలో 30ఏళ్లుగా కిరాయి ఇళ్లలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పదేళ్ల క్రితం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టణానికి 100ఇళ్లు కేటాయించిందని తెలిపారు. వాటిని తక్షణమే పేదలకు పంచాలని నిరసనలు, రాస్తారోకోలు చేపట్టినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

నిరుపేదలకు కంటి ఆపరేషన్లు



ఆపరేషన్ చేయించుకున్న వారితో జంపన్న చారిటబుల్ ట్రస్టు చైర్మన్ జంపన్న

ములుగు రూరల్: జిల్లాకు చెందిన నిరుపేదలకు జంపన్న ట్రస్టు ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు చేయించారు. ఈ మేరకు మంగళవారం ట్రస్టు చైర్మన్ భూక్య జంపన్న ఆధ్వర్యంలో నిరుపేదలకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి హైదరాబాద్ శంకర్ కంటి ఆస్పత్రిలో శస్త్ర చికిత్సలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ 28వ తేదీన జిల్లా కేంద్రంలో ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో శస్త్ర చికిత్సలు అవసరమైన 70 మందిని హైదరాబాద్‌కు తరలించి ఆపరేషన్ చేయించామని అన్నారు. ఆపరేషన్ అవసరమైన వారికి ఉచిత బస్సు సౌకర్యంతో పాటు భోజన వసతి కల్పించి ఆపరేషన్ అనంతరం ఇంటికి చేర్చామని అన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా




ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

గోవిందరావుపేట: గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలంటూ మండల పరిధిలోని పస్రా గ్రామ పంచాయతీ ఎదురుగా సీపీఎం గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి హాజరై మాట్లాడారు. గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని, బతుకమ్మ పండుగ సందర్భంగా వీధుల్లో లైట్లు వెలిగేలా చూడాలని కోరారు. గ్రామంలోని ప్రజలకు డెంగీ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు విపరీతంగా వస్తున్నాయని హెల్త్ క్యాంప్ నిర్వహించాలని కోరారు. దోమల నివారణ మందును అన్ని వాడల్లో పిచికారీ చేయించాలని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్, మండల నాయకులు మల్లా రెడ్డి, ఆదిరెడ్డి, రమేష్, ధర్మారెడ్డి, మొగిళి, శ్రీను, సువర్ణ, శారద, కవిత, రమ, ముత్తమ్మ, నారయణ, ఆంజనేయులు, సమ్మక్క పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన తప్పనిసరి

గోవిందరావుపేట: ఎయిడ్స్‌పై ప్రతిఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్స్ స్కీం సంస్థ లింక్ వర్కర్ తప్పెట్ల కిషన్, ఏరియా ఆస్పత్రి ఐసీటీసీ కౌన్సిలర్ జె.కుమార్ లు అన్నారు. మండల పరిధిలోని పస్రా పీహెచ్‌సీలో మంగళవారం రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవీ నాలుగు విధాలుగా సోకుతుందన్నారు. సురక్షితం కాని లైంగిక సంబంధాలు, కలుషితమైన సూదుల వల్ల, పరీక్షించని రక్త మార్పిడితో, హెచ్ఐవీ తల్లి నుంచి పుట్టబోయే బిడ్డకి ఈ నాలుగు మార్గాల ద్వారానే వస్తుందని తెలిపారు. గర్భిణులు తప్పకుండా హెచ్ఐవీ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఒకవేళ తల్లికి హెచ్ఐవీ ఉంటే బిడ్డకు సోకుండా అందుబాటులో మందులు ఉన్నాయని వివరించారు. మెడికల్ ఆఫీసర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



పరామర్శిస్తున్న ధనసరి సూర్య

మంగపేట: మండలం పరిధిలోని నిమ్మగూడెం గ్రామానికి చెందిన చుంచుపల్లి పీహెచ్‌సీ ల్యాబ్ టెక్నీషియన్ మద్దెల పాపారావు ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మంత్రి సీతక్క తనయుడు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రెటరీ ధనసరి సూర్య మంగళవారం పరామర్శించారు. ఊయనయ్య, కొమరం బాలయ్య, ఇస్సార్ ఖాన్, నాగేంద్ర బాబు, నర్సింహరావు ఉన్నారు.

ఆర్థిక సాయం

పాపారావు కుటుంబానికి ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ.16,600 ఆర్థిక సాయం ఆ సంఘ నాయకుడు మద్దెల అంజయ్య అందజేశారు. సంఘ నాయకులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు



ములుగు: బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, అధ్యాపకులు



ఏటూరునాగారం: డిగ్రీ కళాశాలలో..

జిల్లా వ్యాప్తంగా మంగళవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో ఆకట్టుకునే బతుకమ్మలు తయారు చేశారు. బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఉపాధ్యాయులు బతుకమ్మ పండగ విశిష్టత, ప్రాముఖ్యతను గూర్చి విద్యార్థులకు వివరించారు.

- సాక్షి నెట్‌వర్క్



ములుగు: సాధన హైస్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు



వాజేడు: నాగారంలో..



వాజేడు: గుమ్మడిదొడ్డిలో..



ఏటూరునాగారం: జెడ్పీహెచ్ఎస్‌లో..

ప్రయాణికుల రద్దీ



ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల రద్దీ మంగళవారం నెలకొంది. బతుకమ్మ పండుగ నేపథ్యంలో ప్రయాణికులు, విద్యార్థులతో బస్టాండ్ ప్రాంగణం కిటకిటలాడింది. హాస్టళ్ల నుంచి విద్యార్థులు, దూర ప్రాంతాల నుంచి ఆడపడుచులు పల్లెలకు తరలివస్తుండడంతో ఆర్టీసీ బస్సులు సకాలంలో లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి వారి గమ్యస్థానాలకు తరలివెళ్లారు. ఏ వాహనం చూసినా ప్రయాణికులతో నిండిపోయింది. బస్సు సర్వీసులను అధికారులు పెంచినా సమయానికి రాకపోవడంతో బస్టాండ్ వద్ద పడిగాపులు కాశారు.

ఆలయ అభివృద్ధికి పాటుపడుతాం..



నూతనంగా ఎన్నికైన రామాలయం కమిటీ సభ్యులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి కోసం పాటుపడుతామని ఆలయ చైర్మన్ అలువాల శ్రీనివాస్, పాలక వర్గసభ్యులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రామాలయంలో నూతన కమిటీని ప్రజలు, గ్రామ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ధన్నపునేని కిరణ్, చెన్న రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా కత్తెర శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా గడ్డం వినయ్, కోశాధికారిగా తాడూరి దీనబంధవస్వామి, ప్రచార కార్యదర్శులుగా పెండ్యాల సంతోష్, సిరిపురం చంద్రశేఖర్, సహాయ ప్రచార కార్యదర్శిగా సిసింద్రి, సంస్కృతి కార్యదర్శులుగా బాల్యప్రసాద్, బాలజీబ్రహ్మం, ఇర్సవడ్ల భిక్షపతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా మామిడి రాంబాబు, సర్వ అక్షిత్‌కుమార్, గడ్డం మహేష్, బట్టు రమేష్, అంగాల వీరన్న, వెలకంటి శ్రీనివాస్, గడ్డం కొండల్, దాసరి కృష్ణ, కందగట్ల రమేష్, కోట శ్రీనివాస్, పిట్టల శివుడు, మెర్గు వెంకటేష్, మాదరి మధు, గడదాసు శివ, గుడికందుల సతీష్‌లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ప్రహారి, యజ్ఞశాల, ఫంక్షన్‌హాల్, స్వాగతతోరణం నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్, శ్రీనివాస్, రాజేష్, సతీష్, తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ వెళ్లి అవగాహన కల్పించండి

వాజేడు: ఆశ కార్యకర్తలు ప్రతీ ఇంటికీ వెళ్లి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని వాజేడు వైద్యాధికారి మధుకర్ అన్నారు. వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆస్పత్రి పరిధిలోని ఆశ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి సర్వేను నిర్వహించాలన్నారు. ఇంటిలోని వ్యక్తుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని నమోదు చెయ్యా లని తెలిపారు. కుక్కల బెడద ఎక్కువ ఉన్న క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా సూచించాలని, పిల్లలు బయటకు రాకుండా ఉండేలా తల్లిదండ్రులకు జాగ్రత్తగా ఉండేలా చెప్పాలన్నారు. జ్వర పీడితుల వివరాలతో పాటు ఇతర వ్యాధులు ఉంటే వెంటనే వైద్యశాలలో తెలుపాలన్నారు. దోమ తెరలను వాడేలా అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ సమావేశంలో పల్లె దవాఖానా వైద్యాధికారి గ్యానన, కోటిరెడ్డి, వెంకట రమణ, వైద్య సిబ్బంది, ఆశ కార్య కర్తలు తదితరులు ఉన్నారు.